774) నీలాంబరి

ప|| ఉయ్యాల ఊపులు ఓ ముద్దులయ్య । వెయ్యారు గోపికలు వేడుకనూచెదరు ||

చ|| భోగీంద్రతల్పుడా భువనవిఖ్యాతా । గోగోప రక్షకా కువలయాధీశా ।
ఆగమసన్నుతా అచ్యుతానందా । యోగనిద్ర పోవయ్య యోగీంద్రవంద్యా ||

చ|| దెసలందువెలిగెటి దేవర్షివరులు । ప్రసరించి బంగారు భవనంబులోన ।
కొసరక నిద్రించు; గోవిందాయనుచు- । పసమీర పాడెదరు పన్నగశయనా ||

చ|| సన్నుతించెదరయ్య సద్భాగవతులు । పన్నగ శ్రీభూమి వనితలు చేరి ।
ఉన్నతిపదములను వత్తెదరు నిద్రించు । వెన్నుడా ప్రసన్న వేంకటరమణా ||